ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
సంక్షిప్తి

భాషా & సాంస్కృతిక శాఖ - 08-04-2016 న "దుర్ముఖి" నామ సంవత్సర ఉగాది ఉత్సవాల నిర్వహణ - రూ.5.00 కోట్లు మంజూరు - పరిపాలన ఉత్తర్వులు జారీ.

యువజనాభ్యుదయం, పర్యాటక మరియు భాషా సాంస్కృతిక శాఖ

జి.ఓ.ఆర్.టి.సంఖ్య.97 తేది. 28-03-2016

క్రింది వాటిని పరిశీలించండి

సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ వారి లేఖ సంఖ్య ఎ2/2910/2016, తేది.23-02-2016

ఉత్తర్వులు:

ప్రభుత్వం 08-04-2016 న రాష్ట్ర స్థాయిలో "దుర్ముఖి" నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు జరుపుటకు నిశ్చయించినది. ఈ సందర్భంగా దిగువ తెలిపిన కార్యక్రమాలు 08-04-2016 న రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి మరియు మండల స్థాయిలలో జరుగును.

1. పంచాగ శ్రవణం
2. కవి సమ్మేళనం
3. హంస మరియు ఉగాది పురస్కారాలు
4. సాంస్కృతిక కార్యక్రమాలు

2. రాష్ట్రస్థాయి ఉగాది ఉత్సవాలు 08-04-2016 న విజయవాడలోని లబ్బీపేటలో ఉన్న 'ఎ' కన్వేన్షన్ సెంటర్‌లో జరుపబడును.

3. ఈ సందర్భంగా ప్రభుత్వం "దుర్ముఖి" నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగాను, ఎ.పి.భవన్, న్యూఢిల్లీలోను, రాజ్‌భవన్‌లోను నిర్వహించుటకు రూ.5.00 కోట్లు (అక్షరాల ఐదు కోట్ల రూపాయలు మాత్రమే) మంజూరు చేస్తూ పరిపాలన ఉత్తర్వులు జారీ చేయడమైనది.

♦ రాష్ట్రస్థాయి ఉత్సవాలు నిర్వహణకు	-	రూ.100.00 లక్షలు
♦ హంస పురస్కారాలకు మరియు ఉగాది పురస్కారాలకు ఆహ్వాన పత్రాలు, హంస ప్రతిమలు, శాలువాలు మొ॥	-	రూ68.50 లక్షలు
♦ రాష్ట్రేతర ప్రాంతాలలో తెలుగు సంఘాలకు ఆర్థిక సహాయం	-	రూ.2.00 లక్షలు
♦ ఎ.పి.భవన్, న్యూఢిల్లీ	-	రూ.2.50 లక్షలు
♦ రాజ్‌భవన్, హైదరాబాదు	-	రూ.1.00 లక్ష
♦ ఎ.పి. సచివాలయ సాంస్కృతిక సంఘం వారికి	-	రూ.1.00 లక్ష
♦ 13 జిల్లాలలో ఉగాది ఉత్సవాలకు ఒక్కొక్క జిల్లాకు రూ.25.00 లక్షలు చొప్పున	-	రూ.325.00 లక్షలు

	మొత్తం:	రూ.500.00 లక్షలు
		---

4. ఈ ఖర్చును దిగువ తెలిపిన ఖాతానుండి భరించవచ్చును.
"2205 కళలు, సంస్కృతి -001-నిర్దేశ నిర్వహణలు - జి.హెచ్(11) - సాధారణ రాష్ట్ర ప్రణాళిక - యస్.హెచ్ (01) - హెడ్ క్వార్టర్స్ ఆఫీసు - సాంస్కృతిక శాఖ- 500- ఇతర చార్జీలు - 503 - ఇతర ఖర్చులు"

త్రిప్పిచూడుడు.....2

5. సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ వారిని ఈ మొత్తం ఎ.సి. బిల్లు ద్వారా డ్రా చేసి పి.డి. ఖాతాలో జమచేసి వినియోగించవలెను. జిల్లా కలెక్టర్లు కూడా వారికి కేటాయించిన మొత్తాలు పి.డి. ఖాతాలో జమచేసి వినియోగించవలెను.

6. అన్ని జిల్లాల కలెక్టర్లు ఉగాది ఉత్సవాలను జిల్లా స్థాయిలోను, మండల స్థాయిలోను నిర్వహించవలసి ఉన్నది. జిల్లా కలెక్టర్లు వారి జిల్లాలలో ఉన్న ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ శాఖలను మరియు సమాజంలోని అన్ని వర్గాలను ఉగాది ఉత్సవాలలో పాల్గొనేటట్లు చేయవలెను.

7. జిల్లా కలెక్టరు, కృష్ణా జిల్లా వారిని రాష్ట్ర స్థాయి ఉగాది ఉత్సవాలను నిర్వహించవలసిందిగా కోరుచూ సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ మరియు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవలసిందిగా తెలియజేయడమైనది.

8. ఈ ఉత్తర్వులు ఆర్థిక శాఖ వారి యు.ఓ.నెం. 37027/59/ఎఫ్. ఎమ్ యు.జిఎ.డి. 11 / 2016, తేది.22/03/2016. ఆమోదము ద్వారా జారీ చేయడమైనది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరు గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

నీరభ్ కుమార్ ప్రసాద్
ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.
జిల్లా కలెక్టరు, కృష్ణా జిల్లా.
అన్ని జిల్లాల కలెక్టర్లకు,
రెసిడెంట్ కమీషనర్, ఎ.పి.భవన్, న్యూఢిల్లీ.
కార్యదర్శి, రాజ్‌భవన్, హైదరాబాద్.
కార్యదర్శి, ఎ.పి. సచివాలయ సాంస్కృతిక సంఘం, హైదరాబాదు.
పే అండ్ అకౌంట్స్ ఆఫీస్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.
నకలు:
భాషా సాంస్కృతిక శాఖ మంత్రివర్యుల వ్యక్తిగత కార్యదర్శికి,
ఆర్థిక (BG..III) శాఖ,
ఆర్థిక (Expr.GAD.II) శాఖ,
అకౌంటెంట్ జనరల్ (ఏ&ఇ), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు,
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వ్యక్తిగత కార్యదర్శికి,
యువజనాభ్యుదయం, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ.

// ఉత్తర్వుల మేరకు :: జారీచేయబడినది :: //

విభాగాధికారిణి